TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 20, ఆదివారం, సెప్టెంబర్, 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 275 తెలుగువారి పత్రిక..... మీ కోసం

ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు రేవంత్ సర్కార్‌పై

హరీశ్ రావు ఫైర్

కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు, భూ సేకరణ, పరిహారం పెరిగింది.. చిన్నదైన తమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం అంచనాలు పెంచారు.. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం కూడా అంచనాలు ఐదింతలు పెంచారు.. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్ సమస్యలను ఎత్తి చూపే వార్తలను కవరేజ్ చేయాలి..సాగునీటి కష్టాలు, ఎల్‌నినో కష్టాలతో మాకు సంబంధం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది..మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ప్రతిపక్ష పార్టీ నాయకులుగా మా బాధ్యతఅని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు.. కాలం తెచ్చిన కరువు కాదు..నీళ్లు, కరెంట్, విషయంలో ప్రభుత్వం చేతులు ఎత్తేసింది..ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.శ్రీశైలం నుంచి తెలంగాణ 84 టీఎంసీ నీళు వాడుకున్నారని చెప్పారు.. పాలమూరు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా మాత్రమే శ్రీశైలం నీళ్ల వాడుకోవచ్చు.. పాలమూరును పట్టించుకోకుండా పడావు పెట్టారు.. కేవలం కల్వకుర్తి నుంచి 84 టీఎంసీ ల ఎత్తిపోయడం సాధ్యం కాదు.. 8 టీఎంసీ లు మాత్రమే కల్వకుర్తి నుంచి ఎత్తిపోశారు.. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎల్లూరు పంపు హౌస్ మోటార్లు సరిగా నడపడం లేదన్నారు. అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు ఎండిపోయేలా..

కీలక బిల్లుపై అమెరికా అధ్యక్షుడి సంతకం

భారత్, చైనాలపై సుంకాలకు ట్రంప్‌కు ఫుల్ పవర్..!

రష్యా, ఇరాన్, చైనా, భారత్ లను ఒకేసారి దెబ్బతీసే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. దాంతో రష్యా, ఇరాన్ లపై ఆంక్షలను విధించేందుకు, వాటితో వాణిజ్యం కొనసాగిస్తోన్న భారత్, చైనాల పై సుంకాల మోత మోగించేందుకు అధ్యక్షుడికి అధికారం దఖలు పడింది.'ద లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ చట్టం-2026' పేరుతో తీసుకొచ్చిన బిల్లుకు బుధవారం సభ 262-159 ఓట్లతో ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును గత నెలలోనే సెనెట్ ఆమోదించింది. ఇప్పుడు ట్రంప్ సంతకం చేయడంతో చట్టరూపం దాల్చింది. దాంతో భారత్ , చైనా తో సహా 10 దేశాలు ఆంక్షల పరిధిలోకి వచ్చాయి. భారత్ అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై ట్రంప్ సర్కార్ భారీగా సుంకాలు విధించనుంది.ఈ చట్టంపై ఇప్పటికే భారత్ స్పందించింది. రష్యాపై ఆంక్షలను, తమపై సుంకాలను విధిస్తే అమెరికాతో ద్వైపాక్షిక సంబంధాలకు ముప్పు తప్పదని భారత్ హెచ్చరించింది. అమెరికా చర్యను చైనా తిరస్కరించింది. భద్రతామండలి ఆమోదంలేని ఏ చర్యనూ ఆమోదించబోమని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ స్పష్టంచేశారు. ఈ చట్టంతో ట్రంప్‌నకు మరిన్ని అధికారాలు లభించినట్లయ్యింది.రష్యా నాయకత్వంపై ఆంక్షలు విధించే అవకాశం దక్కింది. ఇంధన రంగంపై ఆంక్షల విధించవచ్చు. ఇప్పటికే ఉన్న ఆంక్షలను తప్పించుకుంటూ చమురు సరఫరాచేసే నౌకల షాడో ఫ్లీట్‌పైనా ఆంక్షలు విధించడానికి అధ్యక్షుడికి అధికారం దక్కుతుంది. రష్యా చమురు, గ్యాస్‌పై ఆధారపడటాన్ని తగ్గించేలా ఒత్తిడి తెస్తూ భారత్, చైనా వంటి దేశాలపై సుంకాల మోత మోగించే అధికారం ఉంటుంది.

కర్ణాటకలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అస్వస్థత..!

కర్ణాటక లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాశనివారం అస్వస్థతకు గురయ్యారు. దాంతో హుబ్బళ్లి లో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. అరోగ్యంగా ఉంటే హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రిసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. మిగతా 2 లో

బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

02

బ్రిక్స్ సదస్సు నిర్వహణలో భారత దౌత్యంపై డైరెక్ట్స్ ప్రత్యేక నివేదిక

పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించడంతో భారత వాదనలకు లభించిన మద్దతు

క్వాడ్‌లో ఉంటూనే బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు 'డైరెక్ట్స్' ప్రస్తావన

అమెరికాతో సంబంధాలు కొనసాగిస్తూ రష్యాతో భాగస్వామ్యం కీలకమని వ్యాఖ్య

దానం యూటర్న్

ఎమ్మెల్యే సభ్యత్వ రద్దుపై సుప్రీం కోర్టులో పిటిషన్..!

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

02

కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం: పేర్ని నాని

తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం

సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరికఅధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోరల్లో చిక్కుకుని రైతాంగం అల్లాడిపోతుంటే... కూటమి నాయకులు మాత్రం పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు.గతంలో జగన్ అందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి:

ప్రజలను కోరిన సీఎం రేవంత్

02

- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

దానం యూటర్న్.. ఎమ్మెల్యే సభ్యత్వ రద్దుపై సుప్రీం కోర్టులో పిటిషన్..

బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించి అనర్హత వేటుకు గురైన దానం నాగేందంయూటర్న్ తీసుకున్నారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా, ఉప ఎన్నికకు సిద్ధమేనని ప్రకటించిన దానం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అత్యున్నత ధర్మాసనంలో శనివారం ఆయన పిటిషన్ వేశారుఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక్కరోజులోనే మాట మార్చారు. అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని, సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచన లేదని, ఉప ఎన్నికకు సిద్ధమేనని పేర్కొన్న ఆయన శనివారం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తనపై అనర్హత వేటును ఆయన సవాల్ చేశారు. ఖైరతాబాద్ నుంచితన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేస్తూ శుక్రవారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు దానం. కాగా, ఇదే కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే కేవియట్ దాఖలు చేశారు ఆర్టికల్ 191(2) ప్రకారంబీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై రాష్ట్ర హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినట్టు నిర్ధారించింది. ఆయనను అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, అదే పార్టీలో కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆయన కాంగ్రెస్ తరపున పోటీ చేయడం ద్వారా బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టేనని ధర్మాసనం తేల్చి చెప్పింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23న కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని 2(1)(ఏ)తోపాటు ఆర్టికల్ 191(2) ప్రకారం ఎమ్మెల్యే పదవికి అనర్హుడని ప్రకటించింది.

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి

2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది

బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి మార్కెట్ ధరకే సిలిండర్ సరఫరా

అక్రమాలను అరికట్టేందుకే ఈ నిర్ణయమన్న కేంద్ర ప్రభుత్వం

ఇప్పటికే 90 శాతం మంది వినియోగదారులు బయోమెట్రిక్ పూర్తి చేశారు

దేశీయ వంటగ్యాస్ (ఎల్పీజీ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాయితీ ధరపై వంటగ్యాస్ సిలిండర్లను పొందేందుకు 2026 అక్టోబర్ 1 నాటికి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (బీఏఏ) ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.అర్హులైన కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, గృహ అవసరాల సిలిండర్లు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అక్రమంగా మళ్లకుండా నిరోధించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. ఆధార్‌తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడం ద్వారా డూప్లికేట్, అనర్హమైన కనెక్షన్లను సులభంగా గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొంది.వినియోగదారులు వివిధ మార్గాల్లో ఈ బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేసే సౌలభ్యం ఉంది. సిలిండర్ డెలివరీ చేసే సమయంలో సిబ్బంది వద్ద ఉండే మొబైల్ యాప్ ద్వారా, లేదా నేరుగా సమీపంలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. వీటితో పాటు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అధికారిక మొబైల్ యాప్‌ల (ఇండేన్‌కు ఇండియన్‌ఆయిల్ వన్, భారత్‌గ్యాస్‌కు హలోబీపీసీఎల్, హెచ్‌పీ గ్యాస్‌కు హెచ్‌పీ పే) ద్వారా కూడా వినియోగదారులు స్వయంగా ప్రామాణీకరణ చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది.ఇప్పటికే బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో సబ్సిడీ వర్తించదు. అటువంటి వారు సిలిండర్‌ను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 19 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 90 శాతం మంది, అంటే 27.43 కోట్ల మంది వినియోగదారులు ఇప్పటికే బయోమెట్రిక్ ప్రామాణీకరణను పూర్తి చేశారని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ. 210 వరకు రాయితీ లభిస్తోంది. కేవలం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూరేలా చూడటం ప్రభుత్వ ఆర్థిక సుస్థిరతకు అత్యవసరమని కేంద్ర ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది.

కర్ణాటకలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అస్వస్థత..

రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి అమిత్ షా హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.అనారోగ్య కారణాలవల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టంచేశారు.

ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పృథ్వీరాజ్

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

పేదల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, నిత్య కష్టజీవి, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు పృథ్వీరాజ్ తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు.

బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది.పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది.అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది.ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది.అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది.వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

గంగమ్మ ఒడికి గణపయ్య

బై బై గణేష్ అంటూ సంబరాలు

అంగరంగవైభవంగా వినాయకుని శోభయాత్ర

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జై శ్రీమన్నారాయణ శ్రీ వైకుంఠపురంలో వినాయక చవితి రోజున ప్రతిష్ట చేసుకున్న మహాగణపతికి ఐదు రోజులపాటు అభిషేకాలు గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగవైభవంగా వినాయకుని శోభయాత్ర, భాయ్ భాయ్ గణేష్ అంటూ చిన్నారులు, భక్తులు కోలాటాలు భజనల మధ్యలో ఘనంగా మహాగణపతి నిమజ్జనం చేశారు జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ జగన్నాథ తది ఆరాధన ట్రస్టు, యువ వికాస్ సభ్యు సభ్యులు

పూజలందుకున్న లంబోదరుడు

భక్తి భావంతో అన్నధాన కార్యక్రమం

గనాథుడికి ప్రత్యేక పూజలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని బైపాస్ గల శివాని అపార్ట్మెంట్ గణేష్ మండల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు ఆర్ మధు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

ఎ

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కృష్ణ నీళ్లను అతి తక్కువ వాడుకున్నదని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణ నీళ్లను అతి తక్కువ వాడుకున్నారు..28 శాతం నీళ్లను మాత్రమే వాడుకున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం, నీటిపారుదల శాఖ మంత్రి విఫలం అయ్యారు..3 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చి.. నీళ్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంకు అప్పగిస్తే నడపడం చేతకావడం లేదు..ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దగా..కృష్ణా నీళ్లను ఈ సంవత్సరం 83 టీఎంసీలు ఆంధ్ర తరలిస్తే.. తెలంగాణ కేవలం 4 టీఎంసీ నీళ్లు వాడుకుంది. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి నుంచి నీటిని తీసుకురావాలి.. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టును ఎండిపోయేలా చేస్తున్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయింది అని అబద్ధాలు చెబుతున్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పటిష్టంగా ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సీపీడబ్ల్యూఆర్ఎస్ సంస్థ స్పష్టం చేశాయి.మేడిగడ్డ కేవలం 7వ బ్లాక్ దెబ్బతింది.. మిగిలిన నిర్మాణాలు బాగా ఉన్నాయని స్పష్టం చేసింది..మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 46,990 కుస్సెకుల ప్రవాహం ఉంది.. 96 మీటర్ల ఎత్తులో ప్రవాహం ఉంది..93 మీటర్లు ప్రవాహం ఉంటే ఎత్తిపోయవచ్చు.. నీళ్లు ప్రవహిస్తుంటే కూడా ఎత్తిపోయవచ్చు అని విశ్రాంత ఇంజనీర్ అధికారులు చెప్పారు..కన్నేపల్లి నుంచి నీటిని ఎత్తిపోస్తే సరిపోతుంది..దానిని తప్పించుకునేందుకు, కేసీఆర్‌కు పేరు వస్తుందని కుట్రలు చేస్తున్నారు..సాకులు చెప్పి సరిపెట్టుకుంటున్నారు..విశ్రాంత ఇంజనీర్ అధికారులను కూడా తిట్టారు..నీటిని ఎత్తిపోయడం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అని ఎన్ డీ ఎస్ ఏ స్పష్టం చేసింది..నీటిని ఎత్తిపోసే విషయంపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వాయిదాలు అడుగుతుందన్నారు..దేవాదుల ప్రాజెక్టుపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఒత్తిడి తెస్తే 9 మోటార్లు నడుపుతున్నారు..ఎల్లంపల్లి నుంచి 37 టీఎంసీ నీళు ఎత్తిపోయడానికి కేసీఆర్ అన్ని ఏర్పాట్లు చేశారు.. కానీ 6 టీఎంసీ నీళ్లు ఎత్తి పోస్తున్నారు.. అక్కడ కూడా కుట్ర చేస్తున్నారు..నీళ్ల విషయంలో కరువుకు కారణం కాంగ్రెస్ నిర్వాకమేనని హరీశ్ రావు అన్నారు.. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నం అని అబద్ధాలు చెబుతున్నారు..

కేసీఆర్ మన రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా మార్చారు..యాదాద్రి నుంచి 4 వేల మెగావాట్ల ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.. కానీ 15 వందల ఉత్పతి అవుతుంది..భద్రాద్రి ప్లాంటు 540 మెగావాట్ల ఉత్పత్తి, కొత్తగూడెం ప్లాంటు 800 మెగావాట్ల ఉత్పత్తి నిలిపేశారు..జ బొగ్గు లేక ఉత్పత్తి ఆగింది.. ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు.

అసెంబ్లీలో అన్నీ ఎండగడతామనే..కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారు.. అసెంబ్లీలో ఇవన్నీ ఎత్తిచూపుతామని మమ్మల్ని సస్పెండ్ చేశారు.. మేము స్పీకర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు అని చెప్పినా వినిపించుకోలేదు.. రైతులు రోడ్ల మీదికి వస్తే.. వారు బీఆర్ఎస్ కార్యకర్తలు అని అబద్ధాలు చెబుతున్నారు.. ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టించుకోవడం లేదు.. 38 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు 1 లక్ష కోట్ల రూపాయలు ఎలా అయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారపాణహిత ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చినప్పుడు అంచనాలు పెరిగాయి..కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు, భూ సేకరణ, పరిహారం పెరిగింది..చిన్నదైన తమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం అంచనాలు పెంచారు..కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం కూడా అంచనాలు ఐదింతలు పెంచారు.. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి: ప్రజలను కోరిన సీఎం రేవంత్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.మూడు ప్యాకేజీల్లో పనులువిమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

డిసిసి అధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పి చంద్రశేఖర్ రెడ్డిని నియమితులయ్యారు. ఎఐసిసి,టిపిసిసి, డిసిసి నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. గత 2 నెలలుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కొరకై ఒక కార్యకర్తగా తమ పేరు ప్రస్తావనకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అనుబంధ కార్మిక యువత మహిళా మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సోదరుడు చంద్రశేర్ రెడ్డికి పదవి దక్కడంపై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్ష వ్యక్తం చేశారు. అనంతరం ఐఎన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిట అద్యక్షుడు నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కన్నుల పండుగ గా ముగిసిన గణనాథుని శోభాయాత్ర

అన్నదాన కార్యక్రమం అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుని శోభాయాత్రను కన్నుల పండుగగా నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ దంపతులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. అనంతరం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దంపతులు గణనాథుని శోభాయాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, క్రమశిక్షణ, ఐక్యతతో గణనాథుని శోభాయాత్ర నిర్వహిస్తూ, నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గణనాథుని శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీసుశాఖకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి భారీ కేక్ ను కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జి.వి.ఆర్ యువసేన ఆధ్వర్యంలో గిగ్ వర్కర్స్ కు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, సోదరుడు మధుసూదన్ రెడ్డిలతో కలిసి మాద్రి పృథ్వీరాజ్ హెల్మెట్లను పంపిణీ చేశారు. పట్టణం జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా టిఆర్ఎస్ మరియు మహిపాల్ అన్న అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అఖిల భారత సేవదళ్ బలోపేతానికి పెద్ద పీఠ

కాంగ్రెస్ పార్టీ సేవదళ్ ఉపాధ్యక్షులు నర్సింలు

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

అఖిల భారత సేవదళ్ అద్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ ఆదేశాల మేరకు జిల్లాలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సేవదళ్ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీలు నియమించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవదళ్ ఉపాధ్యక్షులు అయిదాల నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ సేవాదల్‌ను బలోపేతం చేసేందుకు మండలాలు సేవదళ్ కమిటీ లు నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ కార్యక్రమాలపై సేవదళ్ సభ్యులకు దిశానిర్దేశం చేస్తున్నామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ ప్రతిష్ఠితపై గ్రామ స్థాయి నుండి, మండల సేవదళ్ కమిటీలు నియమించి, కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

వెదురు, ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అదనపు ఆదాయం

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి, తక్కువ నీటి వినియోగంతో మెరుగైన దిగుబడులు, అదనపు ఆదాయం పొందేలా పంటల మార్పిడిని ప్రోత్సహించాలని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు. కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో వెదురు సాగుపై అవగాహన సదస్సుతో పాటు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు రైతులకు వెదురు, ఆయిల్‌పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు, పంటల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. జాతీయ వెదురు మిషన్‌లో భాగంగా ఈ ఏడాది పొలం గట్లపై వెదురు మొక్కలను సాగు చేసుకునే రైతులకు ఒక్కో మొక్కకు రూ.90 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయిల్‌పామ్ విస్తీర్ణ కార్యక్రమంలో భాగంగా రైతులకు 90 శాతం రాయితీతో ఆయిల్‌పామ్ మొక్కలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటల సాగు, పంట నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో ఆయిల్‌పామ్ తోటలో కోకోవాను అంతర పంటగా సాగు చేస్తున్న విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. ఆయిల్‌పామ్ తోటల్లో కోకోవాను అంతర పంటగా సాగు చేయడం ద్వారా భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు నీటి వసతి అత్యంత అవసరమని, ప్రతి మొక్కకు అవసరమైన మేరకు నీరు అందించేలా డ్రిప్ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 4,994 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు సుమారు రూ.24 వేల వరకు ఉందని పేర్కొంటూ, రైతులు ఆయిల్‌పామ్ సాగుపై మరింత ఆసక్తి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కే. సునీత రోజ్, కేవీకే శాస్త్రవేత్త శైలజ, హెచ్‌ఓ సతీష్, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పూజలందుకున్న లంభోదరుడు

భక్తి భావంతో అన్నదానం కార్యక్రమాలు

గణనాథుడిని దర్శించుకున్న భక్తులు

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని బైపాస్ గల శివాని అపార్ట్మెంట్ గణేష్ మండల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు ఆర్ మధు గౌడ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

టిఆర్ఎస్ లో భారీగా చేరికలు

సదాశివపేట, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ముబారక్‌పూర్ (బి) గ్రామంలో తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జీ అడ్వకేట్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాజకీయ వివిధ పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు, నాయకురాలు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. కవితమ్మకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం జరిగింది. గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జి. ప్రియా రెడ్డి, మనోజ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణమోహన్, సాయి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు సహజ రహిత సమాజం నిర్మిదాం..!

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సంకల్ప్ సమారోహ్ యువ ప్రతిజ్ఞ, సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నశా(మత్తు) రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేసి, సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, చదువు, నైపుణ్యాలు, క్రీడలపై దృష్టి పెట్టాలని వివరించారు. మంచి లక్ష్యాలతో ముందుకు సాగుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు. నశా రహిత యువతే మన సమాజానికి బలం అని అన్నారు. యువత తమ భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకుని, సమాజ అభివృద్ధిలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా కాషాయీకరణను అడ్డుకోవడమే విద్యార్థుల ప్రథమ కర్తవ్యం కావాలి

యూఎస్ఎఫ్ఐ డిమాండ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా వ్యవస్థను మత, కుల, రాజకీయ భావజాలాలకు వేదికగా మార్చకుండా శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక విలువలు, లౌకికత, సామాజిక న్యాయం ఆధారంగా విద్యను కొనసాగించాలని రెండో రోజు ప్లీనరీ సమావేశాల్లో డిమాండ్ చేశారు. రెండవ రోజు ప్లీనరీ సమావేశాలను ప్రారంభించడానికి ముందుగా ఆ సంఘ జెండాను రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి ఆవిష్కరించారు. అనంతరం ఈ ప్లీనరీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐకార్ మాజీ సైంటిస్ట్ , ప్రొఫెసర్ డా. సోమ మరల మాట్లాడుతూ దేశంలో
విద్యా రంగంలో జరుగుతున్న మార్పులను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తూ, విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చింది. విద్య అనేది కేవలం పరీక్షల్లో మార్కులు సాధించడానికి మాత్రమే కాకుండా సమాజాన్ని అర్థం చేసుకునే జ్ఞానాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సమానత్వ భావనను పెంపొందించాల్సిన సాధనం. విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని పెంచాల్సిన విద్యా వ్యవస్థలో చరిత్రను వక్రీకరించడం, శాస్త్రీయ అంశాలను పక్కన పెట్టడం, ఒకే రకమైన మతపరమైన లేదా రాజకీయ భావజాలాన్ని విద్యార్థులపై రుద్దడం ప్రజాస్వామిక విద్యా స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టళ్ల సమస్యలు, నిరుద్యోగం వంటి విద్యార్థుల అసలు సమస్యలను పరిష్కరించకుండా విద్యా విధానాలపై ఏకపక్ష మార్పులు చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగవచ్చని, తెలంగాణలో కూడా విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు, తల్లిదండ్రులతో విస్తృత చర్చ జరగాలని కోరారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు, రాజేష్, చంద్రపురం మధు, పెద్ది సూరి, సందీప్, వెంకటేష్, గర్ల్స్ కన్వీనర్, రేణుక, సహాయ కార్యదర్శులు, నాగరాజు, గుడి కందుల రవి, తిరుపతి, జిల్లా నాయకులు అనిల్, తులసి, రుక్మిణి, ప్రియాంక, సాహితీ, ధరణి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

నాగులపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం న్యూట్రిషన్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ముఖ్యంగా విద్యార్థులు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, "ఆహారం ద్వారానే ఆరోగ్యం" అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. పకృతిలో మన పరిసరాల్లో సహజంగా లభించే ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పు దినుసులు, తృణధాన్యాలు, పాలు, గుడ్లు తదితర పోషక పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఇవి విద్యార్థుల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు అంగన్‌వాడీ టీచర్ రేణుకతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో "పోషణ ప్రతిజ్ఞ" చేయించారు. ప్రతి కుటుంబంలో పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. అనంతరం "నో బ్యాగ్ డే" సందర్భంగా విద్యార్థులకు కథలు, పాటలు, కవితలు, పద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని ఆనందంగా గడిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. న్యూట్రిషన్ ఫెయిర్‌లో చక్కటి ప్రదర్శన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, రాజు, వెంకటరమణ, స్వర్ణలత, శారద, అనంతరాం గౌడ్, చందర్, ఇషాక్, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కూకట్పల్లిలో గణనాథుని మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు.

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

గణనాథుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం బాలకృష్ణ నగర్, సాయిబాబా నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీలలో కొలువుదీరిన గణనాథుని మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గణనాథుని మండపాలను సందర్శించి స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి, భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న మండప నిర్వాహకులను రాజేశ్వరరావు అభినందించారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానాన్ని స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించినందుకు మండప నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక భక్తులు, యువత, మండప నిర్వాహకులు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సత్తిరెడ్డి కాలనీలో ఘనంగా వినాయకుని పూజలు, అన్నదానం

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సత్తిరెడ్డి కాలనీలో శనివారం వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాలానగర్, ఫిరోజ్‌గూడ, సత్తిరెడ్డి కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జేకే శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో జేకే శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ ఓబీసీ మోర్చా ఆఫీస్ జాయింట్ సెక్రెటరీ తేజస్విని, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్, మాజీ అధ్యక్షుడు రమేష్, సీనియర్ నాయకులు నవీన్ కుమార్, సురేందర్ రెడ్డి, చంద్రప్రకాష్, జనరల్ సెక్రటరీ సీనన్న, ఓబీసీ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

లడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పోషణ మేళా

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండలంలోని రెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా శుక్రవారం పోషణ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మ అశోక్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పోషకాహార వంటకాలతో ఏర్పాటు చేసిన పోషణ స్టాళ్లను ఆమె పరిశీలించారు. ఆయా వంటకాల తయారీ విధానం, వాటిలో ఉండే పోషక విలువల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, సైన్స్ ఉపాధ్యాయురాలు రాధిక మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, ఇతర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళకుమారి మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పిల్లలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూడా పోషణ మాసం సందర్భంగా పోషణ మేళా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్పల్లి లో గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత్ నగర్, కేపీహెచ్‌బీ 4వ ఫేజ్, కైతలాపూర్, రాఘవేంద్ర నగర్, ఆంజనేయ నగర్, మూసాపేట్ ప్రాంతాల్లోని గణేష్ మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని బండి రమేష్ గణనాథుని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శంబీపూర్ రాజు పిలుపుతో కదిలిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంబీపూర్ రాజు పిలుపు మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన సుమారు 500 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శంబీపూర్ రాజు నివాసానికి చేరుకున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్, కేటీఆర్‌కు సంబంధించిన భూములపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలకు రాజకీయంగా సమాధానం చెప్పేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల ముట్టడికి ఎలాంటి ప్రయత్నాలు జరిగినా శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి తదితర నాయకులు శంబీపూర్ రాజు కార్యాలయానికి చేరుకుని పార్టీ శ్రేణులతో కలిసి సంఘీభావం తెలిపారు. పార్టీ కార్యాలయాలపై ముట్టడి వంటి చర్యలు చోటుచేసుకుంటే శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో స్పందించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు.

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

కొండాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ పరిధిలో చెరువు వద్ద వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ఐ. సుమన్, సెక్రెటరీ బలరాం లు తెలిపారు. నిమజ్జన మార్గాల్లో పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, తాగునీటి సౌకర్యం, నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా చర్యలు తదితర అంశాలపై చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. ప్రజలు, భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలు అధికారులకు సహకరిస్తూ భద్రతా నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అంగన్వాడీ కేంద్రాల పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కుత్బుల్లాపూర్ సీడీపీఓ రేణుక

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని కుత్బుల్లాపూర్ సీడీపీఓ రేణుక సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా రంగారెడ్డినగర్ సెక్టార్ ఆధ్వర్యంలో రంగారెడ్డినగర్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'పోషణ మాసం' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ.. గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో తగిన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లితో పాటు పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. చిన్నారులకు కూడా సమతుల్య ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం, ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించి, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు రమాదేవి, రాజమణి, లీల, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా గణనాథుల పూజలు

పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లో శనివారం ఆరో రోజు వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వివిధ బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ సోదరుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు కొలుకుల జైహింద్ డివిజన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీ, పొలాలబస్తీ, న్యూ రాజీవ్ గాంధీనగర్, భూదేవి హిల్స్, మగ్దూంనగర్ బస్తీలలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, కొరిమిళ్ల విట్టల్ గౌడ్, రాయి విఘ్నేష్, విట్టల్ ముదిరాజ్, ఎన్. సాయిలు యాదవ్, జ్యోతి, మైలారం రాజు, మధు, కిషోర్ చారి, మల్లాచారి, ఈ. వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, అంజయ్య యాదవ్, తిరుపతిరావు, హనుమంతు యాదవ్, యాదగిరి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.